# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## మంత్రి నారా లోకేష్ ను కలిసిన మాజీ మేయర్ దంపతులు



**కాకినాడ. పెన్ పవర్ ఆగస్టు 12 :**తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి , ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ని ఉండవిల్లి ముఖ్యమంత్రి నివాసంలో మాజీ మేయర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: కలెక్టర్




**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు, 12:** దేశ ప్రగతి యువతపైనే ఆధారపడి ఉందని, అందుకు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ సిహెచ్ నాగరాణి సూచించారు.సోమవారం భీమవరం విష్ణు కాలేజ్ ఆడిటోరియంలో జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ ఈ బి) ఆధ్వర్యంలో "నష ముక్త్ భారత్ అభియాన్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి లు హాజరై మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం వలన అనేక ఆనారోగ్య రుగ్మతలకు గురవుతారన్నారు. మీ ఉజ్వల భవిష్యత్తుకు మత్తు పదార్థాలు ఆటంకం కాకూడదని ఉద్బోధించారు. మంచి చెడు తెలిసిన వయస్సులో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు కట్టడి ఉత్పత్తిదారుల నుండే మొదలు పెట్టి సమూలంగా నాశనం చేయాలన్నారు. ఉత్పత్తిదారుల నుండే మన జిల్లాలో డ్రగ్స్ సరఫరా కాకుండా నిరోధించేందుకు గట్టి నిఘా వ్యవస్థతో సమర్థవంతంగా ఎదుర్కొంటామన్నారు. వ్యవస్థ మూలలపై గట్టి నిఘా ఏర్పాటుతో సమర్థవంతం ఎదుర్కొంటాం అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ వైద్య కళాశాలలులో మత్తు పదార్థాలు నిరోధానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మన జిల్లాలో అధికారుల మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించి యువతను మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉంచడంలో తమ వంతు కృషి చేయాలన్నారు
తొలుత పలువురు విష్ణు కాలేజీ విద్యార్థులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, మానవుల శరీరంలో ఆరోగ్యంపై

-4 లో

# ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరాలి: కలెక్టర్

### ఘనంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -12:**78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశం గర్వించదగేలా ప్రతి ఇంటిపైన మువ్వన్నెల జాతీయ జెండా ఎగరాలని కలెక్టర్ సిహెచ్.నాగరాణి పిలుపునిచ్చారు.
సోమవారం భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీవిజ్ఞాన వేదిక హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ పక్షోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక హౌసింగ్ బోర్డ్ నుండి ప్రారంభమైన 400 మీటర్ల జాతీయ జెండాతో చేపట్టిన స్వాతంత్ర దినోత్సవ మహోత్సవ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ వరకు జరగనున్న హర్‌ఘర్ తిరంగా మహోత్సవాల్లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా కార్యక్రమాలను రూపొందించమన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మన భారత జెండా జాతీయోధ్యామానికి స్ఫూర్తిగా నిలిచిందని, మువ్వన్నెల జాతీయ జెండా శాంతి, సత్యం,ధర్మం, అహింస, జాతీయ సమైక్యతకు నిదర్శనమని అన్నారు. పింగళి వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ జెండా దేశ వ్యాప్తంగా ప్రజా చైతన్యానికి అండగా నిలిచిందని, ఆనాటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు నేటితరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా వేగరవేయలన్నారు. తొలుత కాలనీలోనీ మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉత్సాహంగా ప్రతి ఇంటికి జెండాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ నాగమణి, మున్సిపల్ కమిషనర్ ఏం.శ్యామల, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కంతేటీ వెంకటరాజు, అధ్యక్ష, కార్యదర్శులు సరిపిడకల రామారావు, జానపాటి మధుసూదన్ రావు, అసోసియేషన్ నాయకులు అల్లం రమేష్, కుక్కల బాల, సిహెచ్ సత్యనారాయణ, సూర్యనారాయణ రాజు, రాంప్రసాద్, కడలి వెంకటేశ్వరరావు, కడలి ఫణి, నరహరిశెట్టి కృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్, కోడె వెంకటరావు, వబిలిశెట్టి రామకృష్ణ, ఆదిత్య స్కూల్, చినరంగనిపాలెం హైస్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షం నీరు ఎటూ వెళ్లక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, ఆగస్టు,12:**అమలాపురం రూరల్ ఈదరపల్లి గ్రామ పంచాయతీ కాళ్ల వారి వీధిలో ఒక వారం క్రితం కురిసిన వర్షం నీరు ఎటూ వెళ్లక కుళ్లిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దోమలతో వీధిలో స్థానికులు విష జ్వరాలతో బాధపడుతున్నారు. పంచాయతీ అధికారులుకు చెప్పినా పట్టించుకోవటం లేదు అని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుని బ్లీచింగ్, దోమల మందు కొట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఈ- క్రాప్ బుకింగ్, సీసీఆర్సీ కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి**



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :**జిల్లాలో సాగు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఈ-క్రాప్ బుకింగ్, సీసీఆర్సీ కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ లో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, మైక్రో ఇరిగేషన్, లీడ్ బ్యాంక్ శాఖల అధికారులతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు,

-4 లో

# రబీ ధాన్యం సొమ్ములు విడుదల చేసిన మంత్రి నాదెండ్ల.




**అమలాపురం, పెన్ పవర్ ఆగస్టు 12:** రైతు శ్రేయస్సే పరమావధిగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోపు ధాన్యం సొమ్ములు రైతు ఖాతాలో జమ చేయడానికి నిర్ణయించ డం జరిగిందని రాష్ట్ర ఆహారం పౌరసరఫరాలు వినియో గదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొ న్నారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్ నందు గత రబి సీజన్లో రైతుల ధాన్యం బకాయిలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ జిల్లాల కలిపి 10,450 మంది రైతు లకు గాను రూ 191.84 కోట్ల రూపాయల మెగా చెక్కును రైతులకు పంపిణీ చేశారు. దీనిలో కోనసీమ జిల్లాకు సంబంధించి 8,829 రైతుల కు సంబంధించి రూ 154.63 కోట్ల మేర నిధులను చెక్కు రూపంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు భరోసాను కల్పించాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం నిబద్ధత అంకితభావంతో పలు సంస్కరణలను తీసుకుని వస్తోందని తెలిపారు. రైతు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి కనీస మద్ద తు ధర రూ 2,350 రూపాయలుగా నిర్దేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వంపై రైతాంగానికి ఉన్న నమ్మకం ప్రస్ఫుటంగా కనిపించే విధంగాతమ ప్రభుత్వం రైతు శ్రేయస్సును కాంక్షించి పలు సంస్కరణలు దిశగా ముందడుగు వేస్తుందన్నారు. కోనసీమ సస్యశ్యామలంగా విరాజిల్లుతోందని 80 శాతం మంది కౌలు రైతులు స్థానికంగా సాగులో ఉన్నారని 2012 నాటి కౌలు చట్టాన్ని బలోపేతం చేయడానికి రాబోయే రోజుల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తూ కౌలు రైతులను గుర్తించి కౌలు రైతుల సంక్షేమానికై సిసిఆర్సి కార్డులు అర్హులందరికీ కార్డు జారీ చేస్తూ ప్రభుత్వ రాయితీలను అందించేందుకు తమ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. రైతాంగానికి 50 శాతం రాయితీపై తార్పాలిన్లు అందించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా 1312 కిలోమీటర్లు కాలువలు వీటిలో పూడికతీతకు డ్రైనేజీలలో పూడికతీతకు ప్రభుత్వంతో సంప్రదించి డెల్టా ఆధునికరణకు స్థానిక ప్రజాప్రతినిధుల ఆకాంక్షకు అనుగుణంగా తగు చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు రైతులకు చెల్లించాల్సిన హమాలి ధాన్యం రవాణా చార్జీల బకాయిలు రూ.33 కోట్ల సొమ్ములు ఈనెల 13 వ తేదీ సాయంత్రం లోపు చెల్లించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు నిజాయితీగా రైతాంగ శ్రేయస్సుకు ప్రతి కార్యక్ర మాన్ని పారదర్శకంగా చేపట్టి రైతాంగానికి అన్ని విధాలుగా బాసటగా నిలవడం జరుగుతుందన్నారు. ప్రజా పంపిణీ విధానం ద్వారా పేదవాడికి ఉచితంగా సరఫరా చేసే బియ్యం పై ప్రభుత్వ0 రూ 43,30 పైసలు వెచ్చించడం జరుగుతుందన్నారు. చౌక ధరల దుకాణాల నాణ్యతను పెంచి అందరూ ఇష్టపడే విధంగా మార్పులు తీసుకురావడం జరుగు తుందని తెలిపారు. వంద రోజులు కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రస్తుతం ఉన్న 29 వేల రేషన్ దుకాణాలు తోడు మరో పదివేల రేషన్ దుకాణాలను కొత్తగా ప్రారంభించి మరింత సులభతరంగా దగ్గరగా రేషన్ కార్డు దారులకు నిత్యవసరాలు అందించడం జరుగుతుందన్నారు. బియ్యంతో పాటు కందిపప్పు పంచదార పామాయిల్ అందించడం జరుగు తుందన్నారు. దేశవ్యాప్తంగా కందిప ప్పు కిలో రూ 180 లు ఉందని కేవలం మన ఆంధ్రప్రదేశ్లో మాత్రమే అందరి సమన్వయంతో కిలో 150 రూపాయలకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగంపై దాదాపుగా 64 శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారని ఈ రంగాన్ని మరింత ప్రోత్సహిం చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపడం జరుగుతుందన్నారు

-4 లో

# రక్తహీనతకు నులిపురుగులే కారణం: కలెక్టర్





- జాతీయ నులిపురుగుల దినోత్సవంపై గోడ చిత్రాల ఆవిష్కరణ

**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు -12:**రక్తహీనతకు నులిపురుగులే కారణమని, కలెక్టర్ సిహెచ్ నాగరాణి అన్నారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై గోడ ప్రతికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు నులిపురుగులు కారణంగా అనేక అనారోగ్య రుగ్మతలకు లోనవుతున్నారన్నారు. ఈ మాత్రలను పిల్లలు తీసుకోవడం వలన పోషకాహార లోపం, రక్తహీనత, నీరసం ఉండవని, అలాగే శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతాయి అన్నారు. ఆగస్టు 24న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.. ఒక సంవత్సరం వయస్సు నుండి 19 సంవత్సరాల వయసు మధ్య కలిగిన వారికి తప్పనిసరిగా ఆల్బెండజోల్-400 మిల్లీగ్రాముల మాత్రను అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు, అంగన్వాడి పిల్లలకు తప్పనిసరిగా ఇప్పించాలన్నారు.డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డి. మహేశ్వరరావు మాట్లాడారు

**సోలార్ విద్యుత్తును ప్రతి ఇంటిపైన ఏర్పాటు చేయాలి...**

పర్యావరణానికి మేలు తో పాటు డబ్బు ఆదా అయ్యే సోలార్ విద్యుత్ను ప్రతి ఇంటిపై ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపు నిచ్చారు. భీమవరం వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విద్యుత్ అధికారులు, సోలార్ వెండర్స్ తో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. సోలార్ విద్యుత్ ఏర్పటుతో పర్యావరణానికి మంచి జరుగుతుందన్నారు. విద్యుత్ బిల్లు సగానికి పైబడి ఆదా అవుతుందని తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ పై ప్రభుత్వం అధిక మొత్తంలో రాయితీని అందజేస్తుందన్నారు. నానాటికి పెరుగుతున్న విద్యుత్. చార్జీలు సామాన్య మధ్య తరగతి ప్రజలు మోయలేని భారంగా మారిన తరుణంలో కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇంటి పైకప్పు పై సోలార్ ప్యానళ్ళను ఏర్పాటు చేసుకుని ఉచిత విద్యుత్ పొందడమే కాకుండా మిగుల విద్యుత్తును విక్రయించి ఆదాయం పొందవచ్చునన్నారు. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ ఏర్పాటుకు రూ.65 వేలు ఖర్చు అవుతుందని, దీనిలో 30 వేల రూపాయలు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, కేవలం రూ.35 వేలు ఖర్చు చేసుకుంటే జీవితాంతం ఉచిత విద్యుత్ పొందవచ్చు అన్నారు. సోలార్ రూఫ్ టాఫ్ సామర్థ్యం ఒక కిలో వాట్ సుమారు 120 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ప్రస్తుతం వినియోగం ప్రకారం రూ.1000/- లు బిల్లు వచ్చేది సోలార్ ఏర్పాటు వల్ల వచ్చే విద్యుత్ బిల్లు సుమారు రూ.338/- లు మాత్రమే వస్తుందన్నారు, దీన్నిబట్టి సంవత్సరానికి సుమారు 8 వేల రూపాయలు ఆదా అవుతుందని తెలిపారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు లభిస్తాయని ఆమె అన్నారు.

సోలార్ కంపెనీ వెండర్ మాట్లాడుతూ పీఎం సూర్య ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద 7 శాతం వడ్డీతో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు బ్యాంకు నుండి రుణాల పొందవచ్చని తెలిపారు. 10 సంవత్సరాల కాల పరిమితి తో పాటు, ఇటువంటి షూరిటీ లేకుండా రుణాన్ని పొందవచ్చు అని సమావేశంలో వివరించారు. అనంతరం పథకం సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్, డిఈఈ రాజగోపాల్ చౌదరి, అప్రూవ్డ్ వెండర్స్ పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప
- నవోదయాలో ఘనంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 12 :** క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యపడుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక జవహర్ నవోదయా విద్యాలయలో ప్రిన్సిపాల్ కాటా రామకృష్ణయ్య ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న రీజనల్ లెవెల్ కబడ్డీ పోటీలను ఎంఎల్ఏ చినరాజప్ప పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు. తొలుత జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణా, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి సుమారు 550 మంది క్రీడాకారులు, తదితరులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డి. పరశురామయ్య, పిఇటి ఆర్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు వి. జగన్మోహన్ రావు, కె. సుధీర్ కుమార్, సనపల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దోమల బెడద నుండి రక్షించండి

టేకుల వీధి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల వేడుకోలు





**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 12:**మండలంలోని కొత్తాడలోగల టేకుల వీధి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల ఆవరణలో నిలువ ఉన్న వర్షపు నీరు వల్ల దోమల బెడద ఎక్కువగా ఉందని పాఠశాల విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గత కొంతకాలంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాఠశాల ఆవరణ అంతా ఎక్కడికి అక్కడ వర్షపు నీరు నిలువ ఉండిపోతుందని దీనివల్ల దోమలు బెడద రాత్రిపూట అత్యధికంగా ఉంటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఏర్పడుతుందని, పాఠశాల ఆవరణం మెరక చేసి మురుగునీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ మురుగునీరు ఉండిపోవడంతో దోమలు తగ్గడం లేదని, దీనివల్ల విద్యార్థులు జ్వరాల బారిన పడే అవకాశం ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏ ఉన్నత అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన తప్పులను వర్షపు నీటిని తొలగించాలని కోరుతున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: కలెక్టర్



- 3 పేజి తరువాయి

చూపించే ప్రభావాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు.చివరిగా మత్తు పదార్థాలకు దూరంగ ఉందాం అంటూ సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి వి.భీమారావు, సెబ్ అడిషనల్ ఎస్పీ ఎటీవీ రవికుమార్, డిఇఓ నాగమణి, విష్ణు కళాశాల ప్రిన్సిపాల్ ఐ.ఆర్.కే రాజు, ఎం.వేణు, విద్య, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ- క్రాప్ బుకింగ్, సీసీఆర్సీ కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి

- 3 పేజి తరువాయి

వ్యవసాయ విస్తరణ అధికారులు ఇతర మండల స్థాయిలో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మండల స్థాయిలో సాగు ఉత్పత్తి పెంచడానికి చేపడుతున్న చర్యలు, ఇప్పటివరకు ఎంత మేర సాగు చేయబడింది, ఈ-క్రాప్ బుకింగ్, జిల్లా సాగు చేస్తున్న ఉద్యాన పంటల వివరాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో సాగు ఉత్పత్తి పెంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా మండలాల వారీగా రైతులు ఏయే వరి రకాలు సాగు చేసుకున్నారో వివరాలు సిద్ధం చేయాలన్నారు. వస్తావా సాగుదారుడికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ఈ- క్రాప్ బుకింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా కౌలు రైతులకు గుర్తింపు పత్రాల ప్రక్రియ వేగవంతం చేసి, రుణాలు మంజూరుపై దృష్టి పెట్టాలన్నారు. అర్హులైన కౌలు రైతులకు తప్పని సరిగా సీసీఆర్సీ కార్డు అందేలా రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఉద్యాన, మైక్రో ఇరిగేషన్ పంటల సాగుపై రైతులు అవగాహన కల్పించాలన్నారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, మత్స్య శాఖాధికారి కె.కరుణాకర్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి ఎం. మల్లికార్జున రావు, ఏపీఎంఐపీ పీడీ జీవీవీవీ.ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం సొమ్ములు విడుదల చేసిన మంత్రి నాదెండ్ల.



- 3 పేజి తరువాయి

జూలై ఐదో తేదీ నుండి వివిధ జిల్లాలను 84 వేలమంది రైతులకు బకాయి పడ్డ దానివి సొమ్ములు రూ 1,674 కోట్లు రెండు దఫాలుగా నేటితో పూర్తిగా చెల్లించడం జరిగిం దన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ. కోనసీమ జిల్లాలో 95 శాతం మంది వ్యవసా యరంగంపై ఆధారపడి జీవనాన్ని గడుపుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు సొమ్ములు సుమారుగా 355కోట్లు కాగా తొలి విడతలో 84 కోట్లు జమ చేశారని రెండో విడతలో 110 కోట్లు జమ చేశారని మిగిలిన 154 కోట్ల మేర నిధులు బకాయి లను ప్రస్తుతం చెల్లించడం జరిగిం దన్నారు.పలువురు శాసనసభ్యులు మాట్లాడుతూ గత కొంతకాలంగా డెల్టా ఆధునికరణకు, మరియు కాలువలు డ్రైనేజీలు లలో కూడిక తీతకు ఎటువంటి చర్యలు చేపట్టని మూలంగా కోనసీమ రైతాంగం మొదటి పంటను పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందని రెండో పంట కు మాత్రమే వెసులుబాటు లభిస్తుందని కావున డెల్టా ఆధునీకరణకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని వారు ముక్తకంఠంతో కోరారు. అదేవి ధంగా కోనసీమ డెల్టా ప్రాంతం పూర్తిగా పల్లపు ప్రాంతమని ఎటువంటి మెట్ట ప్రాంతం స్థానికంగా లేదని వారు మంత్రివర్యులకు సూచించారు. మురుగునీరు దిగువకు వెళ్లక పంటలు ముంపు బారిన పడి భారీగా నష్టం వాటిలతో ఉందని కావున రైతులు సాగుకు వెనుకంచి వేస్తూ క్రాఫ్ హాలిడే కు సిద్ధపడుతున్నారని ఈ యొక్క సమస్య పై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని రైతాంగ శ్రేయస్సుకు తగు చర్యలు చేపట్టాలని వారు మంత్రిని కోరారు. రైతాంగానికి గత ధాన్యం బకాయిలు చెల్లించడం మూలంగా రైతులు తరపున స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు అభినం దనలు తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల లో డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టాల్సిన ఆవశ్యకతపై ప్రజాప్రతినిధులు మంత్రికి పలుమార్లు విన్నవించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయంలోనూ దగ్గరలో ని మిల్లులకు రైతుల అమ్ముకునే కొత్త ఓరబడి విధానానికి నాంది పలకాలని మంత్రి నిపలువురు రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ వైస్ చైర్మన్ జి వీర పాండ్యన్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి అమలాపురం శాసనసభ్యులు ఏ ఆనందరావు, పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనా రాయణ, మండపేట శాసనస భ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు, రాజోలు శాసనసభ్యులు దేవ వర ప్రసాద్, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృ ష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫించన్ల పంపిణీలో అలసత్వం వహించిన సిబ్బంది తీరుపై కలెక్టర్ సీరియస్



**20 మంది సచివాలయం సిబ్బందికి షోకాజ్ నోటీస్లు జారీ**

**సరైన వివరణ ఇవ్వని సిబ్బందిని సస్పెండ్ చేయాలని అధికారులకు ఆదేశాలు**

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :**రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత కింద ప్రతి నెల ఇంటి వద్ద పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం విడిచిపెట్టి నూరు శాతం పంపిణీకి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సమీక్ష నిర్వహించారు. పింఛన్ల పంపిణీ, పారిశుధ్యం, సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ, తాగునీరు పరిక్షలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మొదటి రోజున నిర్వహిస్తుందన్నారు. సామాజిక భద్రత కింద వృద్ధులు, దివ్యాంగులు, మానసిక దివ్యాంగులు, ఒంటరి మహిళల, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పింఛన్ అందిస్తుందన్నారు. జిల్లాలో ఆగస్టు నెల తొలి రోజు 95 శాతం మేర పంపిణీ పూర్తయిందని, పింఛన్ల పంపిణీ అలసత్వం వహించిన సిబ్బంది తీరుపై జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి రోజే పింఛన్ల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని అలసత్వం వహించిన 20 మంది సచివాలయం సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తిసుకోవలన్నారు. సరైన వివరణ ఇవ్వని సిబ్బందిని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఎ.శ్రీరామచంద్ర మూర్తి, డీపీవో కె భారతి సౌజన్య, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.మల్లీఖార్జన రావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కడుపునింపడమే అన్న క్యాంటీన్ ల లక్ష్యం

ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :**అన్నా క్యాంటీన్లను ఆగస్టు 15 నుంచి ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం కాకినాడ అన్నంఘాటి సెంటర్ నందు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను కార్పొరేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కొండబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పేద వారి ఆకలిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్ లను ప్రారంభించడం జరుగుతుందని, రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసే సమయంలో అన్నా క్యాంటీన్లు పునరుద్ధరిస్తామని ప్రకటించారని అందులో భాగంగా అన్నా క్యాంటీన్ల ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు కేవలం ఐదు రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టేందుకు కాకినాడ నగరంలో ఐదు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాజకీయ కక్షతో అన్నా క్యాంటీన్లు మూసి వేయడం జరిగిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అన్న క్యాంటీన్ లను పునర్ధించడం జరుగుతుందని, స్వాతంత్ర దినోత్సవం నుంచి ఐదు రూపాయలకే భోజనం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు మరియు తెలుగుదేశం నాయకులు మల్లిపూడి వీరు, పాలిక నాని, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, మేడిశెట్టి చిన్ని, పెదపూడి కుమార్, పీర్ల లక్ష్మీ ప్రసన్న, సంఘాని నాగూర్, జనసేన నాయకులు మరియా, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం కు వినతి పత్రం అందజేసిన ఆదివాసీ నాయకులు...

- ఆదివాసి జే.ఏ.సీ తెల్లం శేఖర్.



**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు12:** ఈ రోజు రంపచోడవరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం కు,కొత్త వీధి గ్రామంలో ముసురు మిల్లి ప్రాజెక్ట్ కాలువకు పడిన గండిని పూడ్చి దేవారం,శరభ వరం పంచాయితీల రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు ఆశ్రమ పాఠశాలలో ఏ.ఎన్.ఎం పోస్టులు భర్తీ చేయాలని మొదలైన సమస్యలపై వినతి పత్రం సమర్పించామని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండల పరిధిలోని(1) ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువకు లష్కర్ లను నియమించాలి,మరియు కొత్త వీధి గ్రామంలో ముసురు మిల్లి కాలువకు పడిన గండిని పూడ్చి దేవారం,శరభరం గ్రామపంచాయతీల రైతులకు సాగునీరు అందించాలని,(2) దేవారం గ్రామ పంచాయతీలోని దేవారం,చిన్నారి గండి,పోతవరం గ్రామాలకు మరియు ఇందుకూరు గ్రామపంచాయతీ లోని ఇందుకూరు గ్రామంలో ఉన్న పాత అంగన్వాడి బిల్డింగ్స్ తొలగించి కొత్త అంగన్వాడి బిల్డింగ్స్ మంజూరు చేయాలని(3) దేవారం,ఇందుకూరు పంచాయతీలలో ఆదివాసి పేదలకు ఇచ్చిన 56 కొండపోడు పట్టాలకు భూములు రి సర్వే చేసి అప్పగించాలని,(4)గోకవరం ఆర్టీసీ డిపో నుండి చిన్నారి గండి గ్రామం వరకు మూడుపూటల ఉదయం మధ్యాహ్నం సాయంత్రం బస్సు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, (సౌకర్యం కల్పించాలని),(5)దేవారం గ్రామపంచాయతీలో ఉన్న దేవారం,పోతరం,చిన్నారి గండి గ్రామాలలో ఉన్న 15 చెరువులకు మరియు ఇందుకూరు గ్రామంలో ఉన్న తమ్మిశెట్టి వారి చెరువు ఉన్న రెండు తూములు మరియు కలవర్ట కొత్తవి నిర్మించాలని (6)పోలవరం నిర్వాసితులందరికీ గ్రామాల ప్రజలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని(7) దేవీపట్నం మండల కేంద్రం నుండి వెళ్లే మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించాలని (8)ఎం. రావిలంక గ్రామం నుండి పోతవరం గ్రామం వరకు తారు రోడ్డు వెంబడి కరెంటు స్తంభాలు వెయ్యాలని (9) వెలగ పల్లి గ్రామంలో ఉన్న కాలువకు బిడ్జి నిర్మించాలి.(10) దేవారం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మించాలని (11) ఇందుకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పక్కా భవనాలు నిర్మించాలని (12)కొత్త కాలనీలు మంజూరు చేయాలని (13) ఏకలవ్య పాఠశాలలో స్థానిక ఆదివాసీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని (14) ఏపీ టెట్ మరియు డీఎస్సీ అభ్యర్థులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ వసతితో పాటు స్టడీ మెటీరియల్ ఇవ్వాలని,(15)ఆశ్రమ పాఠశాలలో ఏ.ఎన్.ఎం పోస్టులు గతంలో పనిచేసిన వారితోనే భర్తీ చేయాలని(16)రంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని (17)రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర పేరుతో ప్రత్యేక జిల్లా ప్రకటించాలని (18)ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని (19) 1/59,పీసా చట్టం,అటవీ హక్కుల చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని(20)దేవి పట్నం మండలం తహశీల్దార్ కార్యాలయంలో పూర్తి స్థాయిలో వీఆర్వో పోస్టులు భర్తీ చేయాలని (21) షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం అమలు చేయాలని మొదలైన సమస్యలు పై వినతి పత్రం ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో సుండం బాబురావు,పి.పాపారావు,ఎస్.సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## దాత ఉదారం... సీఏ గా ఉత్తీర్ణం..



**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 12.** నిరుపేద రైతన్న కుటుంబానికి ఆర్థికం అడ్డు రావడంతో కూతుర్ని ఉన్నత చదువులు చదివించుకోలేని దీన పరిస్థితిలో ఓ దాత చూపిన ఉదారం తో ఆ చదువుల సరస్వతి నేడు సిఏ గా ఉత్తీర్ణత సాధించి పట్టా చేతపట్టి కృతజ్ఞతా పూర్వకంగా దాత చేతిలో పెట్టి ఆనంద భాష్పాలతో కన్నీటి పర్యంతమైన ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగంపేట మండలం జి. దొంతమూరు గ్రామానికి చెందిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన గల్లా రమాదేవి అనే అమ్మాయికి చిన్న తన నుండి చదువు పై ఆసక్తి ఉండటం ప్రతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించడం ఉన్నతమైన చదువుని అభ్యసించడం వల్ల మంచి ఉద్యోగం సాధించాలని కలలు కంది. కుటుంబానికి అండగా నిలవాలనే భావనతో ఉండేది. తండ్రి సన్నకారు రైతు అవ్వడం వల్ల పై చదువులు చదివించలేని పరిస్థితి వచ్చిందని గమనించి ఆమె ఆమె చదువు డోలాయమాన పరిస్థితులు పడింది. ఆ నోట ఆ నోట రమాదేవి పరిస్థితి శ్రీ చక్ర ఆయిల్ అధినేత చింత గోపాలకృష్ణారెడ్డి దృష్టికి వచ్చింది. వచ్చింది తడవుగా సి ఏ చదువుకి అవసరమైన

కాలేజీ ఫీజుల నిమిత్తం పూర్తి బాధ్యత తీసుకుంటానని ముందుకు రావడం మాటిచ్చిన ప్రకారం పూర్తిస్థాయిలో ఫీజులు చెల్లించడం జరిగింది. శ్రీ పట్టా చేత్తో పట్టుకుని గోపాలకృష్ణారెడ్డిని కలుసుకుని తండ్రి కూతురు ఇద్దరు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చింతా గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఆర్థిక సహాయం చెయ్యడం , దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళు, చెవిటి మిషన్లు, కరోనా లాంటి విపత్కర సమయంలో వేలాదిమంది కి బోజనాలు పంపిణీ చేయడం లాంటి ఎన్నో మహోత్కరమైనటువంటి సేవా కార్యక్రమాలు చేయగలిగే అదృష్టం దక్కిందన్నారు. రానున్న రోజుల్లో ప్రతిభ ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి విద్యార్థిని విద్యార్థులకు అండగా నిలుస్తానని గోపాలకృష్ణారెడ్డి తెలిపారు.

## రామవరం పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నల్లమిల్లి..



**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 12.**

శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ మరియు ఐ టి సి సంయుక్తంగా మంజూరు చేసిన 9.50 లక్షల రూపాయాలతో చేపట్టాబోయే పలు అభివృద్ధి పనులకు రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ సర్పంచ్ గిరాడ గంగాభవాని, విద్య కమిటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డి ఎన్ డి ఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్ల కై విస్తృత ప్రచారం

- ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు





**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 12:**

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2024 -25 ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అడ్మిషన్లకై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హత గల ప్రతి ఒక్కరితో పరీక్షలకు హాజరయ్యే విధంగా కృషి చేయాలని ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం గంగవరం మండల విద్యా వనరుల కేంద్రంలో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గోడపత్రికలను తాహసిల్దార్ కార్యాలయం ఉపాధి హామీ కార్యాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద అతికించి పలువురికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దారు వీరభద్రరావు ,ఎంఈఓ 2 మల్లేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జిలాని, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్స్ బోజ్జయ్య, వెంకన్న దొర తదితరులు ఉన్నారు

## యువత జాతీయతను అలవర్చుకోవాలి...



- హర్ ఘర్ తిరంగ్ ర్యాలీలో నల్లమిల్లి...





**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 12.** రాష్ట్రంలో యువత జాతీయతను అలవర్చుకుని దేశాన్ని అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి పదానికి తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కేంద్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు రానున్న పంద్రాగస్టు కార్యక్రమాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా సోమవారం భారీ ర్యాలీని నిర్వహించారు. ముందుగా మువ్వన్నెల జెండా చేత పట్టుకుని తన నివాసంపై జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అనపర్తి చేరుకున్న ఆయన ప్రజలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా మతాలకతీతంగా ప్రాంతాలకతీతంగా ప్రజలందరూ జాతీయతా భావాన్ని వంటపట్టించు కోవాలన్నారు. కెనాల్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి రైల్వే స్టేషన్ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు వారి ర్యాలీ నిర్వహించారు. జాతిపిత గాంధీజీకి కొలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అనపర్తి, కుతుకులూరు గ్రామ సర్పంచులు వారాకుమారి గొల్లు హేమ తులసి బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన కేడర్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి పైన మువ్వల జెండా



**రంగంపేట, పెన్ పవర్,ఆగస్ట్ 12:** మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఆగస్టు 15 నాటికి 78 సంవత్సరాలు పూర్తికావొస్తున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయటానికి సిద్ధమవుతోంది. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ జాతీయ పండగను కన్నుల పండుగగా చేపట్టాలని ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు మండలంలోని వివిధ అధికారులకు ఇన్చార్జి ఎండిఓ పి.వెంకటరత్నం సమావేశం నిర్వహించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు విజయవంతం చేయాలని,ప్రజలకు ఈ కార్యక్రమంలో పట్ల అవగాహన చేసి కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని అధికారులు సూచించారు.ఇందులో భాగంగా మండలంలో ఇళ్ల పైన మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగరేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.సోమవారం మండలంలోని సుభద్రంపేట గ్రామంలో సర్పంచ్ కూటి సాయి తాతారావు, బిజెపి మండల అధ్యక్షుడు ఎం. సాయిరాం, అలాగే మర్రిపూడి,చంద్రేడు గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు,అధికారులు,అంగన్వాడీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు,యువకులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలలో పాల్గొని దేశభక్తిలో నిమగ్నమై తిరంగా కాన్వాస్,తిరంగా యాత్ర,తిరంగా పరుగు,తిరంగా ర్యాలీ, తిరంగా ప్రతిజ్ఞ వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మానవహారంగా ఏర్పడి స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలుపుతూ భారత్ మాతాకీ జై అనే నినాదాలు చేసి దేశభక్తిని చాటుకున్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం.







### గ్రామపంచాయతీ విధులు, బాధ్యతలపై సర్పంచులకు శిక్షణా తరగతులు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 12:** పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉమ్మడి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశం హాల్లో గ్రామ సర్పంచులకు శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. గ్రామ సర్పంచులకు చెందవలసిన ఫైనాన్స్ కమిషన్ నిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధికి చెందకుండా పక్కదారి మళ్లించింది అన్నారు. ఎంపీడీవో జె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులకు, సెక్రటరీలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ సర్పంచులు, సెక్రటరీలు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆగస్టు 12 నుండి 14వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించు శిక్షణా తరగతులకు విధిగా హాజరు కావాలన్నారు. ఈవో పి ఆర్ డి కె. వి. సూర్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టంలోని ముఖ్యాంశాలను ఆయన ప్రస్తావించారు. అనంతరం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఎమ్ వి ఆర్ వర్మ, కె. లక్ష్మణ రాజు లు గ్రామ సర్పంచులకు, కార్యదర్శులకు శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో గ్రామపంచాయతీల పాత్ర పంచాయతీరాజ్ చట్టం1994 లో పలు సెక్షన్లు గూర్చి వివరించారు. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి వాటి నుండి సంపదను సృష్టించే విధానాన్ని వివరించారు. ప్రతి గ్రామంలోనూ వర్మీ కపోస్టులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో మురుగు కాలువల శుభ్రత, వీధుల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించి ప్రజా ఆరోగ్యం వైపు దృష్టి పెట్టి దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ పూర్తిగా నివారించేందుకు గ్రామాలు కట్టుబడి ఉండాలని అన్నారు. రాజ్యాంగంలోని చాప్టర్ 3, ఆర్టికల్ 21, 5 ప్రకారం స్వచ్ఛమైన మంచినీరు పొందడం ప్రతి పౌరుని ప్రాథమిక హక్కుని సమావేశంలో వర్మ గుర్తు చేశారు. ఈ సమావేశానికి మండలంలోని 12 గ్రామల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వివిధ విభాగాల సచివాలయాల పాల్గొన్నారు.




## పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- ఎంపీడీవో మాదిరెడ్డి ఉషారాణి



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 12 :** గ్రామ పంచాయతీ అభివృద్ధికి గ్రామ సర్పంచ్ లు కీలకపాత్ర పోషించాలని పెద్దాపురం ఎంపీడీవో మాదిరెడ్డి ఉషారాణి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ప్రత్యేక శిక్షణ శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లతో చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు అత్యవసరమైన సమస్యలైనా త్రాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, వీధిలైట్ల నిర్వహణ, వీధి కుక్కల నివారణ, పంచాయతీకి నిధులు, విధులకు సంబంధించి వివిధ అంశాలపై దశలావారీగా మూడు రోజులపాటు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంకే సత్యవతి, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# బాంగ్లాదేశ్ లో హిందువులపై ఎమ్మెల్యే నల్లమిల్లి...






**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 12.**బంగ్లాదేశ్ లోని జరుగుతున్న దాడులు అమానుషమని అనపర్తి బిజెపి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు.
డా" బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో గండియారం సెంటర్ లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అమానుష ఘటనలను తీవ్రంగా ఖండిస్తూ,హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో గండియారం సెంటర్ లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మానవహారం గా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమ, గుంటూరు నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ తమనంపూడి రామకృష్ణారెడ్డి, గోదావరి జిల్లాల సమన్వయ కర్త రావాడ నాగు, తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు దేవదానబాబా,అమలాపురం పార్లమెంట్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
అంతకు ముందు అమలాపురం పార్లమెంటరీ కార్యాలయంలో బిజెపి పార్టీ కార్యకర్తలతో సమావేశమై పరిచయాలు చేసుకున్నారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తల కోసం నెలకు ఒక రోజు కోనసీమ కార్యాలయంలో తను ఉంటానని కార్యకర్తల కష్టాలు పార్టీ ఇబ్బందులు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని రాష్ట్ర పార్టీ నాయకత్వానికి తెలియపరిచి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రతీ ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి

గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 12 :** ప్రతీ ఒక్కరూ జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా సోమవారం విద్యార్థులతో కలిసి జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో దేశభక్తిని చాటేవిధంగా జై హింద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ వేడుకలు జరుపుకోవటం హర్షించతగ్గ విషయమన్నారు. ప్రతీ ఒక్కరూ అజాదీకా అమృత్ మహోత్సవ్ ఉద్దేశాన్ని, జాతీయ జెండా ప్రాధాన్యతను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, హెచ్ఎం శ్రీదేవి, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రత తో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని చరిత్ర చెబుతుంది: ఎంపీపీ గొల్లపల్లి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 12:** ఏకాగ్రత చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని చరిత్ర చెబుతుందని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహామూర్తి అన్నారు. మండలంలో భద్రవరం, తిరుమాలి గ్రామాల్లో నిర్వహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రమండలి పథకం ప్రారంభాలకు సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా వేదికల వద్ద ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు చిత్తశుద్ధి, ఏకాగ్రత విద్యను అభ్యసించాలని, ప్రభుత్వం అన్ని విధాల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు శ్రద్ధగా చదివిన విద్యార్థులు భవిష్యత్తులో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించగలుగుతున్నారని ఇది చరిత్ర చెబుతున్న సత్యమని అన్నారు. అనంతరం విద్యార్థులకు
స్కూల్ పిల్లలకు బ్యాగులు , కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిగటాపు సూరిబాబు, కొప్పుల బాబ్జీ,
మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సూతి బూరయ్య, టీడీపీ యూనిట్ ఇన్చార్జి సూతి ప్రభాకర్, చందువోలు రాజా, విద్యకమీటీ చైర్మన్ మాగపు రాంబాబు, వైస్ చైర్మన్ వి .గంగాభవాని , జనసేన నాయకులు సూతి.ప్రభాకర్ , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీహరికి 50,000 రూ విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 12:** వాడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కలియు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువ ఉన్న స్వయంభు క్షేత్రానికి భక్తులు తరలివస్తున్నారు. సోమవారం ఏడువారా వెంకన్న దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి విరాళం అందించారు.
చోడవరం మండలం నర్సాపురం గ్రామానికి చెందిన పోసానపల్లి రంగనాథ్, గంగా భాగ్య లక్ష్మి దంపతులు 50,000 రూపాయలు విరాళం గా అందించారు వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఉప కమిషనర్ బి. కిషోర్ కుమార్ స్వామివారి చిత్రపటాన్ని



అందజేశారు

## ఎమ్మెల్యే పితానికి ప్రముఖుల పరామర్శ



**పోడూరు పెన్ పవర్, ఆగస్టు -12:**ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోదరుడు పితాని సూర్యనారాయణ మృతి పట్ల పలువురు ప్రముఖులు ఆయన కొమ్ముచిక్కాల స్వగృహంలో సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పీతల సుజాత, సూర్యనారాయణ సేవలను కొనియాదడిన మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎంపీ కొనగల నారాయణ, తదితరులు కొనియాడారు.తొలిత సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉంగుటూరు ఎమ్మెల్యే భీమరాజు, మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి వెంకట కృష్ణారావు, భీమవరం మాజీ మున్సిపల్ చైర్మన్ మెరగాని నారాయణమ్మ, జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, కొనగల బుల్లయ్య, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పిచ్చెట్టి బాబు, పితాని సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పితాని కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

## జగ్గంపేట తహశీల్దార్ గా రమేష్ బాధ్యతల స్వీకరణ



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12 :** జగ్గంపేట తహశీల్దార్ గా జెవిఆర్ రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జగ్గంపేట తహశీల్దార్ గా పనిచేసిన ఇంతియాజ్ బదిలీపై విజయవాడ వెస్ట్ కు వెళ్లారు. నూతనంగా జగ్గంపేట తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రమేష్ కు డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ రామిరెడ్డి ఇతర సిబ్బంది సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ కు పుష్పగుచ్ఛం అందజేశారు.

## విద్యతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం





**మారేడుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 12 :** ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఏవిధముగా అందజేయుచున్నది అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏవిధంగా విద్యను బోధించుచున్నది విద్యార్థులను ప్రాజెక్టు అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉన్న ఎడల వెంటనే దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్ళి వెళ్లి వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని అదేవిధంగా విద్యార్థులకు అర్థం కానీ ఎడల ఒకటికి పదిసార్లు అర్థమయ్యే రీతిలో చదువు చెప్పాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏవిధంగా చదువు చెప్పుచున్నది విద్యార్థులతో ప్రాజెక్ట్ అధికారి క్లాస్ రూమ్ లో కూర్చొని పరిశీలించడం జరిగింది. ఈపాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది అదేవిధంగా ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఈ ఆశ్రమం పాఠశాలలో దోమల ప్రబలగుండా మురుగునీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఆశ్రమ పాఠశాలకు నిత్యవసర వస్తువులు, పాలు, కోడిగుడ్లు, కోడి మాంసం వెండర్లు ఏవిధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ప్రాజెక్టు అధికారి వారి వెంట ప్రధానోపాధ్యాయులు డి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ఉత్సవాలు





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12 :** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం హర్ ఘర్ తిరంగా ఉత్సవాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ బాలరాజు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ఇతర సిబ్బంది తిరంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## జివో 117 రద్దు చేయాలి



**రంగంపేట, పెన్ పవర్, ఆగస్ట్ 12:**ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ తీసుకోవాలని ఫ్యాప్టో నాయకులు వినతి పత్రం అందజేశారు. సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారిలు కె. శ్రీనివాసరావు, మధుసూదనరావు లకు జివో 117 రద్దు చేయాలిని వినతి పత్రం అందజేశారు.వినతి పత్రంలో జిఓ 117 మరియు 128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జిఓ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలి.పని సర్దుబాటు ప్రక్రియలో సీనియర్కు విల్లింగ్ అవకాశం కల్పించాలి. సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంక్ను పరిగణనలోకి తీసుకోవాలి. పని సర్దుబాటు ప్రక్రియ మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలి పలు అంశాలు ఈ పత్రంలో ఉన్నాయి. అంశాలు పరిగణనలోకి తీసుకుని చర్చించే నిమిత్తం ఉపాధ్యాయ సంఘాలతో భౌతిక సమావేశం నిర్వహించిన తర్వాతనే పనిసర్దుబాటు చేయాలని,లేనియెడల పనిసర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు కె. రాంబాబు, కె. ధర్మరాజు,ఐ. విజయ్ బాబు,కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



● ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,ఆగస్టు 12 :** ఏజెన్సీలోని వివిధ శాఖలకు సంబంధించిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట. సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు ప్రభుత్వ నిబంధన ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ, హౌసింగ్ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని మలేరియా ప్రబలకుండా ఎక్కడికక్కడ నిబంధన ప్రకారం మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఉపాధి జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబంలోని ఉపాధి కూలీ పనులు కల్పించాలని ఆయన అన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ ద్వారా ఏజెన్సీలోని ప్రజలకు కరెంట్ ఇబ్బందులు లేకుండా ఎక్కడికక్కడ తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు ఏ మొక్కలు సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లకు త్రాగునీరు ఏ విధంగా ఏర్పాటు చేయుచున్నది పరిశీలించాలని త్రాగునీటి శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా ఏజెన్సీలో ఏకార్యక్రమాలు నిర్వహించుచున్నది ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె. దేవేంద్రుడు,ఎడి%ఉ%హెచ్ఓ జి. శిరీష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. దేవిడ్ రాజ్, ఎండి యూసఫ్, రవికుమార్, ఎడిఎలు సిహెచ్ కెవి చౌదరి, సావిత్రి, ఏపీడీలు జి. శ్రీనివాసరావు, ఏ శ్రీనివాసరావు, పీహెచ్ఓ చిట్టిబాబు, సిడిపిఓ సంధ్యారాణి, తాహసిల్దార్ కృష్ణ జ్యోతి, డాక్టర్ ఇందిరా, డిఇలు సాయి సతీష్, రాజేంద్ర బాబు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 12 :** ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరము ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్ట.సింహాచలం, ఐటీడిఎ ఏపీఓ జనరల్ సి హెచ్. శ్రీనివాసరావు నిర్వహించారు, ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట. సింహాచలం మాట్లాడుతూ ఈవారం 47 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లి గ్రామంలోని పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి ఎపిఆర్ స్కూల్ వరకు రోడ్డు ఇరుకుగా ఉండటం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు వెడల్పు చేయాలని దూడ బ్రహ్మాజీరావు, గొర్లె సువర్ణ రాజు, కంభం విజయకుమార్ దరఖాస్తు సమర్పించారు, పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాలైన కతనపల్లి, పెద్దగూడెం, సోమర్లపాడు, కొక్కిరి గూడెం గ్రామాల ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని, నేల దోనెలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, ఈ కాలనీలో అంగనవాడి పిల్లలు ఎక్కువ ఉండటం వలన రెండవ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని అదేవిధంగా అంగన్వాడి టీచర్ ని కూడా ఏర్పాటు చేయాలని, కొండ మొదలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నియమించాలని, కొన్ని స్కూళ్లకు పక్క స్కూల్ భవనాలు ఏర్పాటు చేయాలని కొండ మొదలు సర్పంచ్ వేట్ల విజయ, వంజం జోగారావు, సత్యనారాయణ దరఖాస్తు సమర్పించారు, దేవీపట్నం మండలంలోని పాము గండి గ్రామంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని కోసు లచ్చన్న దొర, కోసు సూర్యనారాయణ దరఖాస్తు సమర్పించారు, ఈకార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె. దేవేంద్రుడు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ బాబురావు, తాసిల్దార్ కృష్ణ జ్యోతి,ఏడియం %డ% హెచ్ఓ జి.శిరీష, వెలుగు ఏపిడి ఎ.శ్రీనివాస రావు, డాక్టర్ ఇందిరా,డియల్ డి ఓ కె.కోటేశ్వరరావు, జి. డేవిడ్ రాజ్, ఎండి. యూసఫ్, రవికుమార్, ఏఎంఓ. సి. శ్రీహరి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్, స్వామి, రవీంద్రబాబు, త్రిమూర్తులు,ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు. పిహెచ్ఓ చిట్టి బాబు, ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి, సావిత్రి ,సిడిపిఓ సంధ్యారాణి, ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మల్లికార్జున, సాయి సతీష్, రాజేంద్ర బాబు, రామచంద్ర మూర్తి, జిసిసి మేనేజర్ రాజారెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

## టెట్, డీఎస్సీ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 7:** స్థానిక గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి చేతుల మీదుగా సైకాలజీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మణి మాట్లాడుతూ మీ అందరి భవిష్యత్తు కోసం ఫౌండేషన్ ద్వారా మేము చేస్తున్న ఈ కార్యక్రమంలో మీ అందరూ టీచర్లుగా ఉద్యోగాలు పొంది జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు మాట్లాడుతూ 11 రోజులుగా టెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ జరుగుతుందన్నారు. 549 మంది ఈ కోచింగ్ సెంటర్ లో అడ్మిషన్ పొందగా ప్రతిరోజు 350 మంది తప్పకుండా కోచింగ్ తీసుకుంటున్నారన్నారు. మీ కుటుంబాలను పోషించేందుకు నూటికి నూరు శాతం టీచర్స్ గా ఉద్యోగం సాధించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం తీసుకున్నానన్నారు. టీచర్స్ గా ఉద్యోగాలు సాధించి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విద్యార్థిలందరిని ఉద్దేశించి ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్, కొత్తకొండ బాబు, తోలేటి సూర్యనారాయణ, గద్దె మారుతి, సిహెచ్. యస్. వి. ప్రసాద్, ఉదయ భాస్కర్ చౌదరి, సురేష్, బాలాజీ, సిహెచ్ బొడ్డు దొర, మల్లేశ్వరరావు, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం లో హిందూ సంఘాలు ర్యాలీ




**అమలాపురం రూరల్, పెన్ పవర్, ఆగస్టు,12:** బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న అమానుష దాడులను ఖండిస్తూ అమలాపురం గడియారస్తంభం సెంటర్ లో హిందూ చైతన్య వేదిక ఆద్వర్యంలో మానవహారం చేసి నిరసన తెలియచేశారు. అనంతరం జరిగిన నిరసన సభలో ర్ స్ స్ రాష్ట్ర నాయకులు ఓలేటి సత్యనారాయణ,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి గారు మరియు పెద్దలు ప్రశంగించినారు.ఓలేటి సత్యనారాయణ గారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఇప్పుడు తిరగబడటం మొదలుపెట్టారు అని మనమెంత దైర్యం చూపిస్తామో వాళ్ళు కూడా అలాగే దైర్యం గా ఉన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమాన్ని హిందూ చైతన్య వేదిక కన్వీనర్ యల్లమిల్లి నాగ సుధా కొండ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పలు హిందూ సంఘల కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి అన్న క్యాంటీన్లు ఏర్పాటు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12:** కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పర్యవేక్షణలో దాత సహకారంతో ఉచిత అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ సోమవారం జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు కుమారుడు చైతన్య ఆర్థిక సహాయంతో అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్ఎస్ అప్పలరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో ప్రతి సోమవారం దాతల సహకారంతో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ ఆగస్టు 15 నుండి అన్నా క్యాంటీన్లు నిర్వహించి ఐదు రూపాయలకే పేదల ఆకలి తీరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, రాయి సాయి,యురామారావు, కెవిఎస్ మూర్తి, బి పార్థసారథి, జీవి సుబ్రమణ్యం, దేగల సత్తిబాబు, బద్ది సురేష్, మారిశెట్టి రాధా, ఎస్ వి ప్రసాద్, కొత్త నాగ పండు, నాగిరెడ్డి అనిల్, తుమ్మల కిషోర్, ప్రేమ స్వరూప్ బుజ్జి, ముక్కాపాలు బాబు, వానశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఫిర్యాదులు స్వీకరించిన సెబ్ అడిషనల్ ఎస్.పి. శ్రీలక్ష్మి




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :** కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సెబ్ అడిషనల్ ఎస్.పి. శ్రీలక్ష్మి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.
ఈ కార్యక్రమమునకు 48 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను సెబ్ అడిషనల్ ఎస్.పి.కి తెలియచేసుకున్నారు. ఫిర్యాదులను స్వీకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి,సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా సూచించారు.

## జేఎన్టీయూ లో మొక్కలు నాటిన విద్యార్థులు.




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :** జెఎన్టియుకె ప్రాంగణంలో సోమవారం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సిసి) ఆధ్వర్యంలో 'తల్లి పేరు మీద ఒక చెట్టు' అనే నినాదంతో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్.మురళీకృష్ణ విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ. కెవి. రమణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావు, ఎన్సిసి ఆఫీసర్ బల్వాన్ సింగ్లు విచ్చేశారు. యుసిఇకె ఎన్సిసి కేర్ టేకర్ డా.టి. లక్ష్మణ కిశోర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ మాట్లాడుతూ తల్లి పేరు మీద మొక్కలను నాటడం అంటే తల్లిని పూజించడంతో సమానం అని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అధిక సంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మొక్కలను నాటడం ద్వారా విశ్వవిద్యాలయ ప్రాంగణం అంతా పచ్చదనంతో కళకళలాడుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కెవి. రమణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్. మోహన్రావు, ఎన్సిసి ఆఫీసర్ బల్వాన్ సింగ్, యుసిఇకె ఎన్సిసి కేర్ టేకర్ డా.టి. లక్ష్మణ కిశోర్, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ కె. రమణాజీ, ఎన్సిసి అధికారులు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

## "మత్తులో జగత్తు - జీవితం చిత్తు " అనే గోడ పత్రికను విడుదల చేసిన కలెక్టర్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :** జిల్లా మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి కె. ప్రవీణ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగ "మత్తులో జగత్తు - జీవితం చిత్తు " అనే అంశంపై గోడ పత్రికను కలెక్టర్ షాన్ మోహన్ విడుదల చేసారు. ఆయన మాట్లాడుతూ యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దుర అలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది అని అన్నారు.ఈ దుర అలవాట్లకు అలవాటుకు పడిన విద్యార్థులు, యువకులు చదువులు కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు.ఆకలి తగ్గి పోవడం, నిద్ర పట్టకపోవడం, జ్ఞాపకశక్తి మందగించడం,మానసిక ఒత్తిడి, అందరితో గొడవ పడడం, చేతులు కాళ్లు వనకడం, మాట తడబడడం, కళ్ళు ఎర్రబడడం, కోపంగా దురుసుగా ప్రవర్తించడం, ప్రమాదాలు గురి కావడం, దొంగతనాలు చేయడం, చర్మం పాలిపోవడం, శ్వాస సమస్యలు, ఒంటరిగా ఉండడం, బద్ధకం, భ్రమలో జీవించడం జరుగుతుందని తెలియజేశారు. కాబట్టి ఎవరైనా మాదకు ద్రవ్యాలు అమ్మిన వారిపై నార్కోడిక్ డ్రగ్స్ తీసుకున్న వారిపై చట్టపైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాల బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు గారు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు గారు, సిడిపిఓలు పాల్గొన్నారు.

## విద్యార్థి యువత నైపుణ్య వంతులు కావాలి- కె శివకుమార్




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం,యూత్ రెడ్ క్రాస్ వింగ్ మరియు కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువ దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.
ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువ దినోత్సవం జరిగింది. " స్థిరమైన అభివృద్ధి కోసం యువత డిజిటల్ మార్గాలు" అనే నినాదం తో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ కె శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థి యువత నైపుణ్య వంతులు కావాలని అన్నారు. యువత స్వామి వివేకానందను మార్గదర్శకంగా తీసుకొని, ఆరోగ్యకరమైన,అనుకూల ఆలోచనలతో ఆరోగ్య భారత్ నిర్మాణానికై కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత సాంకేతిక పరిజ్ఞానంలో ఎంతో ముందున్నారని, యువతను పెడదోవ పట్టించే అసాంఘిక శక్తులు పొంచి ఉన్నాయని వాటి పట్ల జాగ్రత్త వహిస్తూ లక్ష్య సాధన వైపు పయనించాలని అన్నారు. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ 2000 సంవత్సరం నుండి అంతర్జాతీయ యువ దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్య సమితి ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చిందని అన్నారు. యువ శక్తిని బలోపేతం చేస్తూ, శక్తివంతమైన ఆరోగ్యవంతమైన,నైతికమైన, నైపుణ్య వంతమైన యువతగా విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని అధ్యాపకులకు తెలిపారు. స్థిరమైన అభివృద్ధి కోసం యువత డిజిటల్ మార్గాలు ఎంచుకోవాలని అన్నారు. కృత్రిమ మేధ గురించి వివరించారు.యువశక్తి జాతీయ శక్తి అని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిని డాక్టర్ నాయుడు సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ,ఐఆర్ సి ఎస్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ మల్లేశ్వరరావు అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నెహ్రూను కలిసిన అన్నవరం ఇన్చార్జి ఈవో



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12:** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఇన్చార్జ్ ఈవో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ డిఎల్ వి రమేష్ బాబు సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయన వెంట దేవస్థానం ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ శానిటేషన్ నూతన కాంట్రాక్టు లో కనీస వేతనాలు అమలు చేయాలి

జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ వినతి




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్టు 12 :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ నూతన కాంట్రాక్టు లో కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ సోమవారం ఉదయం మంగళగిరి లో గల ఎ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి., మరియు వెలగపూడి లో గల వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్ లు మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో శానిటేషన్ కాంట్రాక్టు గడువు ఈనెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో నూతన కాంట్రాక్టు లో కార్మికులకు అనుకూలంగా చేపట్టవలసిన చర్యలు గురించి అధికారులకు వ్రాతపూర్వకంగా తెలియచేసామన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000రూ. ఇవ్వాలన్నారు. గత కాంట్రాక్టు లో వలె పిఎఫ్ ఈఎస్ఐ విషయంలో యజమానులు చెల్లించవలసిన వాటా కార్మికుల జీతాల నుండి మినహాయించరాదన్నారు. కాకినాడ జిజిహెచ్ అధికారికంగా 1155 పడకలు గల ఆసుపత్రి అయినప్పటికీ ప్రతినిత్యం 2000 మంది పైగా ఇన్ పేషెంట్లు, 3000 మంది పైగా అవుట్ పేషెంట్లు సేవలు పొందుతున్నారని తెలిపారు. గతంలో వలె 8 పడకలకు ఒక శానిటేషన్ వర్కర్ ఉండే విధానం అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రతినెలా పే స్లిప్ ఇవ్వాలని, చట్టప్రకారం బోనస్ చెల్లించాలని, యూనిఫాం, బట్టలు, సబ్బులు, నూనె ,చెప్పులు ,టవల్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. లక్ష్మీప్రియ, జె. శేషు, ఆర్. రమేష్, బి. మంగతాయారు,డి.దుర్గా ప్రసాద్,సిహెచ్.పుష్ప,జి.రమణమ్మ, ఆర్. తలుపులమ్మ, ఎం.ఏసు, సిహెచ్.వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను అత్యంత నాణ్యతతో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :** సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..డీఆర్వో డా.డి.తిప్పేనాయక్, జెడ్పీ సీఈవో ఎ.శ్రీరామ చంద్రమూర్తి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, సీపీవో పీ. త్రినాథ్‌బీ డీఎల్డీవోలు పి.నారాయణ మూర్తిలతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు.రెవిన్యూ, పింఛన్ల మంజూరు,టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు,డ్రైన్,కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, సధరం సర్టిఫికేట్ మంజూరు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి అంశాలకు చెందిన 381 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు.అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి తగిన పరిష్కారం చూపాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అర్జీల పరిష్కారాల ప్రగతిని ప్రతి శనివారం సమీక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తరాన్ని ముందుకు నడిపించేది యువశక్తి

- డా.బి.ఇ. వి.ఎల్.నాయుడు
- ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :**స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె .కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.యల్.నాయుడు మాట్లాడుతూ ప్రతి తరాన్ని ముందుకు నడిపించేది యువశక్తి అని అందుకే యువతకోసం ఒక ప్రత్యేక దినోత్సవం కేటాయించాలని 1998 ఆగస్టు 12వ తేదీన అంతర్జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే. కరుణ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ యూత్ డే కి ముఖ్యఅతిథిగా రామకృష్ణ మఠం, రాజమహేంద్రవరం నుంచి శైవ్యానంద స్వామి విచ్చేసారని తెలిపారు.స్వామి విద్యార్థినులను ఉద్దేశించి సానుకూల దృక్పథంతో మనసును,ఆలోచనలను ఎలా నియంత్రణ చేయాలి అనే ముఖ్య సందేశాన్ని అందించారని అన్నారు. ప్రతి వ్యక్తి ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దానికోసం ప్రయత్నిస్తే విజయం సాధ్యపడుతుందని అన్నారు. రోజువారీ దినచర్యలో పుస్తక పఠనం కూడా ఉండాలని అన్నారు. మెదడులోని ఆలోచనలను నియంత్రణ చేసుకునే సాధనం పుస్తక పఠనం అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి ఫిజికల్ డైరెక్టర్ సత్యవతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖాళీస్థలాల్లో వర్షం,మురుగునీరు నిలిచిపోకుండా చూసుకోవాలి

ప్రైవేటు స్థల యజమానులకు కమిషనర్ భావన సూచన



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :**నగరంలోని జనావాసాల మధ్య ఖాళీస్థలాల్లో వర్షం, మురుగునీరు నిలిచిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఖాళీ స్థలాల యజమానులపై ఉందని ఆమె అన్నారు. పారిశుధ్య నిర్వహణ తనిఖీలలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా నాలుగు, తొమ్మిదో సర్కిళ్లల్లోని ప్రైవేటు ఖాళీస్థలాలను పరిశీలించారు. యాంటీ లారా యాక్టివిటీస్ చర్యల్లో భాగంగా డ్రోన్స్ స్ప్రే క్లీనింగ్ చేయించే ప్రతిపాదనపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం టిడ్కో గృహాల్లో పారిశుధ్య నిర్వహణ పనులు ఎలా జరుగుతున్నదీ పరిశీలించారు. ఇక్కడ పారిశుధ్య పనులపై పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో కమిషనర్ స్వయంగా పరిశీలించారు.

అన్నక్యాంటీన్ పరిశీలన..

ఆగస్టు 15న అన్న క్యాంటీన్ల ప్రారంభించనున్న నేపథ్యంలో వివేకానంద పార్కు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ భావన ఐఏఎస్ పరిశీలించారు. తాగునీటి సదుపాయం, భోజనం చేసేందుకు వచ్చేవారికి అవసరమైన ఏర్పాట్లు ఇలా అన్నీ పరిశీలించారు.

# పబ్లిక్ టాయిలెట్స్ లో సౌకర్యాలు మెరుగుపరచాలి

- శ్రామిక మహిళా డిమాండ్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్టు 12 :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి ఎదుట నాన్ స్టాప్ బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ లో సౌకర్యాలు మెరుగు పరచాలని కోరుతూ సోమవారం శ్రామిక మహిళా కన్వీనింగ్ కమిటీ జి బేబీ రాణి, చంద్రమల్ల పద్మ ఆధ్వర్యంలో కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన ఐఏఎస్ కువినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ బస్టాండ్ వద్ద అనేకమంది మహిళలు స్టూడెంట్స్ హాస్పిటల్ కి వచ్చే గర్భిణీ స్త్రీలు రోగులు బస్సుల కోసం అక్కడ వేచి ఉండడంతో నిత్యము అక్కడ రద్దీగా ఉండే ప్రాంతం అని కానీ ఆ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అక్కడ బాత్రూం కట్టిన కనీస అవసరాలు లేక తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారన్నారు. అంతేకాక రాత్రి సమయంలో విద్యుత్ సౌకర్యంలేక అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయి అన్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ భావన స్పందించి త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు.

# సకాలంలో పరిష్కారం చూపాలి-కమిషనర్ భావన



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12** :ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చిన ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశించారు.స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని, అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను కమిషనర్ నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, యూపీఏ విభాగాలకు సంబంధించి 15 మంది ఫోన్ ద్వారా సమస్యలు విన్నవించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ భావన అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో భాగంగా నరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా ప్రజల నుంచి కమిషనర్ వినతులు స్వీకరించారు. తన భూమిని వేరొకరు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఒకరు, రహదారుల ఆక్రమణ.. ఇలా వివిధ అంశాలపై 23 వినతులు కమిషనర్‌కు అందాయి. ప్రజలు ఇచ్చిన వినతులను స్వయంగా తీసుకొని వాటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. పరిష్కారమైన సమస్యలకు సంబంధించి సంబంధిత దరఖాస్తుదారునికి సమాచారం కూడా ఇవ్వాలన్నారు . ఆయా దరఖాస్తుల ప్రగతిపై ప్రతివారం సమీక్షిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ హరిదాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, పలువురు డీఈ లు,ఏఈలు,సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రం గా ఆంధ్ర



**రంగంపేట, పెన్ పవర్, ఆగస్ట్ 12:**మండలంలోని రంగంపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి.పార్థసారథి ఆధ్వర్యంలో విద్యార్థులు డ్రగ్స్ రహిత ప్రతిజ్ఞ చేయించారు.సోమవారం పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులచే డ్రగ్స్ రహిత భారతదేశం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా ఎదగాలని,మాదకద్రవ్యాల వినియోగం,దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను అర్థం చేసుకున్నామని,నన్ను నేను, రాష్ట్రాన్ని గౌరవిస్తూ డ్రగ్స్ రహితంగా ఉంటానని, మాదకద్రవ్యాల రహితంగా ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి కుటుంబ సభ్యులకు,స్నేహితులకు,బంధువులకు ప్రచారం చేస్తామన్నారు. రాష్ట్రం, దేశాన్ని మార్గద్రవ్యాల రైజింగ్ గా మార్చడానికి శక్తివంతంగా కృషి చేస్తామని విద్యార్థిని, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

- డాక్టర్ కె.వి.ఎస్.జె మురళీకృష్ణ






**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :**జీవవైవిధ్య పరిరక్షణ తోనే మానవ మనుగడ సాధ్యమని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.వి.ఎస్.జె మురళీకృష్ణ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి మరయు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జేఎన్టీయూ సెనేట్ హాల్, జే.ఎన్.టి.యు, కాకినాడ నందు ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు వక్తృత్వం, డిబేట్ మరియు లఘు చిత్రాల పోటీలను సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి 208 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జోహార్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ కె.వి.ఎస్.జి మురళీకృష్ణ మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణతోనే మానవాళి మనుగడకూడా సాధ్యమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడం జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ప్రాంతీయ సమన్వయకర్త సత్య ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు జీవవైవిధ్యం పట్ల అవగాహన కల్పించడానికి ఇటువంటి పోటీలు సహకరిస్తాయని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవవైవిధ్యం మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పిల్లలకు చక్కటి అవకాశాన్ని కల్పించిన జీవవైవిధ్య మండలి మరియు పాఠశాల విద్యాశాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కె.వి.కె మహేశ్వరరావు,క్లస్టర్ కోఆర్డినేటర్లు కె.కిరణ్ కుమారి,ఎన్.వీరభద్రరావు, కె.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి

కమిషనర్ భావన ఐఏఎస్




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 12 :**ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. సర్వరాయ సుగర్స్ లిమిటెడ్ బాటిలింగ్ యూనిట్ వేమగిరి వారి ఆధ్వర్యంలో కోకో కోలా కంపెనీ అందజేసిన బయోక్రక్స్ ప్లాస్టిక్ వాషింగ్ మెషీన్‌ను సోమవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ మెషీన్ ను కమిషనర్ భావన ఐఏఎస్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. మెషిన్ ఏ విధంగా పనిచేస్తుంది వంటి వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. కాకినాడ నగర ప్రజలు ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ ఎక్కడికి అక్కడ పాడేయకుండా ఈ మెషీన్‌లో వేయాలని కమిషనర్ సూచించారు. ఇప్పటికే ఈ మెషీన్లను కాకినాడ ఆర్టీసీ బస్టాండ్, మడా ఫారెస్ట్ వివేకానంద పార్క్‌లో ఏర్పాటు చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సత్యకుమారి ఎంహెచ్ఓ పృథ్వీ చరణ్, కంపెనీ ప్రతినిధులు బి.అప్పన్నదొర, కే. నాగేశ్వరరావు ఏ.శివశంకర్, పి.వెంకటేష్, కే.కృష్ణ కిషోర్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యువత అధ్యక్షుడు కాశీకి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్ పుట్టినరోజు వేడుకలు కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొదిరెడ్ల సుబ్బారావు, బొడ్డేటి సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, కిర్లంపూడి జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, బోదిరెడ్ల సుబ్బారావు, బొడ్డేటి సుమన్, పెనుమర్తి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# మీకు తెలుసా గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్





● ఇంటెన్సివ్ ఫైడ్ ప్రచార అవగాహన సదస్సు

**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 12** : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆదేశాల మేరకు మీకు తెలుసా అనే ఇంటెన్సివ్ ఫైడ్ ప్రచార అవగాహన సదస్సు ల కార్యక్రమాలకు కోనసీమ జిల్లాలో ఎంపిక చేసిన 200 గ్రామా లలో రెండు నెలల కాలం పాటు విస్తృత స్థాయిలో ప్రచార మరియు అవగాహన సదస్సులను నిర్వహిం చడానికి కార్యాచరణ సిద్ధం చేసిన ట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు అవగాహన కార్యక్రమాలపై సమగ్రంగా రూపొందించిన గోడ పత్రికను సోమవారం ప్రజాసమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు మరియు సందేహాలను నివృత్తి చేసేందుకు అవగాహన పెంపొం దించేందుకు ఈ ఈ సదస్సులు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించు కోవాలని ఒకవేళ హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ అయితే ఏ ఆర్ టి మం దులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా జీవితకాలం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సుఖ వ్యాధులు సంభవించిన టువంటి వారికి సంపూర్ణ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు హెచ్ఐవి ఎయిడ్స్ చట్టం పట్ల ప్రతి ఒక్కరు పరిపూర్ణమైన అవగా హనను కలిగి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల మరింత సమగ్రమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1097 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కావున ప్రభుత్వ శాఖలు స్వచ్ఛంద సేవా సంస్థలు పూర్తి సమన్వయంతో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ కొరకు కృషి చేయాలని ఆయన సూచిం చారు. ఎనిమిది వారాలపాటు (రెండు నెలలు) ఈ ప్రచార అవగా హన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మరింత అవగాహన పెంపొందిం చేందుకై కళా జాతాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జిల్లాలోని వివిధ కళాశాలలు 8 9 10 తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు సోషల్ మీడియాలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల సమగ్ర స మాచార%శీ% అందుబాటులో ఉంద న్నారు. 8 9 10 చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధాన%శీ% చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ కార్తీక్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, జిల్లా కుష్టు ఎయిడ్స్ టీ బి నియంత్రణ అధికారి సిహెచ్ వి భరత లక్ష్మి హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సూపర్వైజర్ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పరామర్శ.



**మండపేట. పెన్ పవర్. ఆగస్టు12:** 26వ వార్డు కౌన్సిలర్ అమలదాసు లక్ష్మీ రుద్రమూర్తి అన్నయ్య కుమార్తె ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందారు. మండపేట 28 వ వార్డు కౌన్సిలర్ మొండి భవాని మావయ్య మొండి లక్ష్మణరావు (76) అనారోగ్యం తో మృతి చెందారు. ఆయా కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోమవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు. ఆయన వెంట జే సి ఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, వార్డ్ కౌన్సిలర్లు నీలం దుర్గ, శెట్టి కళ్యాణి, ఎర్నన ప్రభావతి, మలసాని సీతా మహాలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు కొప్పిరెడ్డి పద్మావతి, కనికెళ్ళ పల్లవి, వైస్సార్సీపీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, జెట్టి బాబురావు, సాధనాల శివభగవాన్, కానూరి వీరపండు, జోసఫ్, పేకేటి మాణిక్యం తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య నిర్వహణ లో అలసత్వం వహిస్తే చర్యలు.



**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 12:**పారిశుధ్య నిర్వహణ లో అలసత్వం వహిస్తే సహించేది లేదని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జో గేశ్వరరావు హెచ్చరించారు. మండపేట మండల పరిషత్ కార్యాలయం లో మూడు రోజులు పాటు నిర్వహించే కార్యదర్శుల, సర్పంచ్ ల శిక్షణ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పంచాయితీ వ్యవస్థ బలోపేతం కు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీ ల అభివృద్ధి పై దృష్టి పెట్టారని చెప్పారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు కొత్త పథకాలు రూపొందిస్తూ పంచాయితీ వ్యవస్థ ను బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు. కాగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ కు పెద్ద పీట వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపి డి వో శ్రీదేవి, ఇఓ పి ఆర్డీ ఐదం రాజు,
కార్యాలయ సిబ్బంది, సర్పంచ్ లు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వితంతు పెన్షన్ పై న్యాయ విజ్ఞాన సదస్సు.

నగర పంచాయతీ లో జడ్జ్ రహమతుల్లా ఆధ్వర్యంలో



**ముమ్మిడివరం పెన్ పవర్ ఆగస్టు 12:** మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ రహంతుల్లా ఆధ్వర్యంలో ముమ్మిడివరం నగర పంచాయతీ నందు వితంతు పెన్షన్స్ గురించి న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది ఈ సదస్సులో జడ్జ్ మాట్లాడుతూ పెన్షన్ వయోజనా కింద పెన్షన్ ప్రయోజనం దారిద్ర రేఖకు దిగువున ఉన్న వితంతువులకు మాత్రమే పెన్షన్ అందుబాటులో ఉంటుంది. వితంతువులు వయసు 18 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. భర్త మరణించిన తర్వాత మరొక వ్యక్తిని వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుంటే ఈ పెన్షన్ స్కీమ్ కు అర్హులు కాదు. భర్తతో విడిపోయి విడాకులు తీసుకుంటే మరలా పెళ్లి చేసుకోకుండా ఉంటే వారికి కూడా పెన్షన్ వర్తిస్తుంది. వితంతువులను ఎవరైనా ఇబ్బందులు గురి చేస్తే కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. వితంతువులు అందరూ కూడా ఏదో ఒక వృత్తిని చేసుకుంటూ మనోధైర్యతో బతకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం బారు అసోసియేషన్ అధ్యక్షులు దాసరి సత్యనారాయణ రామాయణం మణేశ్వరరావు , పీవీ చక్రవర్తి , ముమ్మిడివరం ఎస్ఐ మున్సిపాలిటీ సిబ్బంది, మహిళా పోలీసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీజన వ్యాధుల పట్ల కళాజాత...



**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 12:** గిరిజన సంక్షేమ శాఖ. కమిషనర్ ఆదేశాలను సారంగా ఐటిడిఎ పిఓ కావూరి చైతన్య ఆదేశాల మేరకు డిప్యూటి డిఎమ్ హెచ్వో
డాక్టర్ పుల్లయ్య పర్యవేక్షణలో నెల్లిపాక పిహెచ్ సి
డాక్టర్ ప్రత్యూష్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం కళాకారులు వీ ఎస్ ఆర్ రూరల్ మీడియా , నెల్లీపాకా గుండాల కాలనీ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళాజాత నిర్వహించారు. ఇందులో సీజన్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాడ్ ,ఫైలేరియా మరియు చికిల్ సెల్ ఎనీమియా వ్యాధుల గురించి , తీసుకోవలసిన జాగ్రత్తల, న్యూట్రిషన్ ఫుడ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. హెచ్ వి. సీతమ్మ , రాజేష్ , ఏ ఎన్ ఎం ఆదిలక్ష్మి , జయ ,సంధ్య , వెంకటరమణ , లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు గంగరాజు , సీతయ్యగారు .లక్ష్మణ్ ,ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## రక్తహీనతకు పౌష్టికాహారం అవసరం

● జిన్నూరు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -12:**గర్భిణీలు బాలింతలు చిన్నారుల రక్తహీనతకు పౌష్టికాహారం అవసరమని సీనియర్ టిడిపి నాయకులు చొప్పల శ్రీనివాస్, యలకల శ్రీనివాస్ అన్నారు. జిన్నూరు పెదపేట అంగన్వాడి కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సిహెచ్ శ్రీనివాస్, వై శ్రీనివాస్ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం ప్రభుత్వం రూ .కోట్ల ఖర్చు చేసి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేస్తుంది అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేయడంతో పాటు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి టీచర్ వడ్డీ కృష్ణకుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు చొప్పల శ్రీనివాస్, యలకల శ్రీనివాస్, వడ్లపాటి లక్ష్మి చొప్పల రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు






**కాజులూరు,పెన్‌పవర్,ఆగస్టు12ః**మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ మాత భారతీ అధ్యక్షతన సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులకు మండల అధికారుల సమక్షంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీల నిధులు -విధులపై ఎంపీడీవీ నాగేశరశ్మర్మ అవగాహన కల్పించారు. మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై సర్పంచ్‌లకు ,గేడ్-1 టు గ్రేడ్-5 కార్యదర్శులకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీలో ఏ కార్యక్రమం జరిగినా గ్రామస్తులను భాగస్వాములు చేయాల్సిన బాధ్యత సర్పంచ్‌లు, కార్యదర్శులపై ఉంటుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులపై వివరించారు . గ్రామ పంచాయతీలు ప్రధానంగా పారిశుధ్య నిర్వహణ పనులు, రక్షిత మంచినీరు,రోడ్లు,వీధిలైట్లు ఇతరాత్ర కార్యక్రమాలపై దృష్టిపెట్టాలన్నారు. మరో రెండు రోజులు ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనగానుందన్నారు. తొలిరోజు శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు,ఎంపీపీ మాత భారతి,ఈవోపీఆర్డీ కొండలరావు,సర్పంచ్‌లు కోమలి వెంకటరమణ, నెల్లి బ్రహ్మాజీ, గుటూరి అప్పారావు,వనుం సూర్యావతి,గుబ్బల మౌనిక,వడ్డపాటి భాస్కరరావు,సీహెచ్ పార్వతి,కార్యదర్శులు పి.సత్యనారాయణ, జివి శేఖర్ రెడ్డి, కె.సూరిబాబు,గ్రేడ్5 కార్యదర్శులు,తదితరులు హాజరయ్యారు.

## ఆర్డీవో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -12:**భీమవరంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఇన్చార్జి భీమవరం ఆర్డీవో ఎం. అచ్యుత్ అంబరీష్ సోమవారం పరిశీలించారు. ప్రధాన వేదిక, కుడి, ఎడమ పక్కల ప్రముఖులు, స్వాతంత్ర సమరయోధులు కొరకు ఏర్పాటు చేస్తున్న వేదికలను ఆర్డీవో పరిశీలించారు. వేదిక వద్ద జరుగుచున్న పోలీస్ కవాతు రిహాల్స్ ను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు నిర్వాహకులతో, అధికారులతో మాట్లాడుతూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం సీజన్ కారణంగా వర్షాలు వచ్చే అవకాశం ఉంటుందని అందుకు తగిన విధంగా వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సీటింగ్, త్రాగునీటి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం తాహసిల్దార్ రావి రాంబాబు, ఆర్.ఐ కె.రాఘవమూర్తిరాజా, వీఆర్వో యాకోబు, ఈవెంట్ ఆర్గనైజర్ శేఖర్, తదితరులు ఉన్నారు.

## కాకినాడ స్మార్ట్ సిటీ అభివృద్ధికి నూతన ప్రణాళికలు

● ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 12 :**కాకినాడ స్మార్ట్ సిటీ అభివృద్ధికి నూతన ప్రగతి ప్రణాళిక రూపొందించి, గత వైసిపి ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ సొమ్ములను దోచుకున్న ద్వారంపూడి పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మిన్సిపల్ కమీషనర్ బావన ఐ.ఏ.ఎస్ ను కలిసి గత ప్రభుత్వ హయాంలో 2019 నుండి 2024 వరకు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ను ఏ విధంగా లూటి చేశారో అన్ని అంశాలను ఆధారాలతో సహా అందజేసి విచారణ చేపట్టాలని కోరారు.
అనంతరం ఎమ్మెల్యే కొండబాబు మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఒక్క రూపాయి నిధులు తీసుకురాకుండా కేవలం ప్రజలు కట్టిన పన్నులు వందల కోట్ల రూపాయిలు దోచేసాడని, కాకినాడ అభివృద్ధి గత తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోనే అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే తన పదవీకాలం అంతా అధికారం అడ్డు పెట్టుకుని గతంలో చేసిన ప్రగతి పనులకు తిరిగి బిల్లులు చేయించుకుని కోట్ల రూపాయిలు తన స్వంత ఖాజానాకు తరలించుకుపోయాడని పేర్కొన్నారు. ప్రజలు కట్టే పన్నులు సొమ్ములను దుబారా చేయకుండా కేవలం కాకినాడ నగర అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుందని, ప్రధానంగా డ్రైన్లు నిర్వహణ, పారిశుధ్య పర్యవేక్షణ, విద్య, వైద్యం, విద్యుత్ అంశాలపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. తన హయాములో కాకినాడ అభివృద్ధి ఎలా ఉండాలి అని ప్రజలు భావిస్తున్నారో అవిధంగా అభివృద్ధి ప్రజలకు అందించే విధంగా నూతన కార్యాచరణ రూపొందిస్తున్నట్లి సిటీ ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు.
ఆయన వెంట తెదేపా నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, గుమ్మల్ల చిన్నా తదితరులు ఉన్నారు.

## సేవకులారా.. దేశ ప్రజల కోసం ప్రార్థించండి



**పోడూరులి పెన్ పవర్‌లి ఆగస్టు -12:**మండలంలోని కొటాలపర్రులో పెనుగొండ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ నెలవారి ఆత్మీయ సమావేశం సోమవారం పాస్టర్ చిన్నయ్య గాడ్ రియాలం మినిస్ట్రీస్ లో జి శ్యాంసుదరం అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ డి ఆనంద్రావు మాట్లాడుతూ సేవకులు దేశ ప్రజల శ్రేయస్సు కొరకు ప్రార్థించి, ప్రజలకు దేవుని దయ, కరుణ పట్ల బోధన కలిగి ఉండాలని సూచించారు. సేవకులు .దేశం, ప్రజల పట్ల అంకితభావం కలిగి ఉండాలన్నారు. నాయకుల పట్ల అధికారులు పట్ల దేశ ప్రధాని పట్ల ప్రార్థించాలని దేవుని సందేశం చెబుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రజరర్ ఎస్. జీవ రాజు సేవకులు పాల్గొన్నారు.